ఈనాడు
తూర్పుగోదావరి
బుధవారం 4 జులై 2018 16 పేజీలు

# కొనసాగుతున్న ఎంసెట్ రెండోవిడత కౌన్సెలింగ్

భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఎంసెట్ ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. కాకినాడ జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రానికి పలువురు విద్యార్థులు వచ్చి ధ్రువపత్రాలను అందజేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మొదటి విడత కౌన్సెలింగ్‌లో ధ్రువపత్రాల్లో తప్పులు వచ్చినవారు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో సమస్యలు, రేషన్‌కార్డులో పేరు తప్పు ఉన్నవారు వస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. మూడురోజులుగా జరుగుతున్న ఈ కౌన్సెలింగ్‌కు ఇప్పటివరకు 250 మందికిపైగా అభ్యర్థులు వచ్చారన్నారు.